మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

సోమవారం 20, జనవరి 2025



రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్మోహన్

చిత్తూరు,జనవరి 19: రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి, మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు...

ఆదివారం గుడిపాల మండల పరిధిలో చిత్తూరు - వేలూరు రోడ్డులో చెన్నై క్రాస్ జంక్షన్ నుండి ఆంధ్ర సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. వేలూరు రోడ్డులో వై జంక్షన్ నుంచి ఆంధ్ర సరిహద్దు వరకు రోడ్డు గుంతల మయమై వాహన దారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది.ఈ పరిస్థితుల్లో రోడ్డును అభివృద్ధి చేయడం కోసం ఇటీవల జిల్లా కలెక్టర్,ఎం ఎల్ ఏ కలిసి గత నెలలో ఇరువురు రోడ్డును పరిశీలించి రోడ్డు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం రహదారుల మరమ్మతులకు మరియు వాటి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోందనితెలిపారు. వేలూరు రోడ్డులో వై జంక్షన్ నుండి ఆంధ్ర సరిహద్దు వరకు 1.6 కిలోమీటర్ల మేర పాడైన రోడ్డును పుర్తిస్థాయిలో మరమత్తులు చేపట్టడానికి ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 2.30 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు.. చిత్తూరు శాసన సభ్యులు మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధి, మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రహదారుల అభివృద్ధి పనులు ఊపందు కున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఎస్ఈ చంద్ర శేఖర్ రెడ్డి,ఆర్ %డ% బి ఈఈ శ్రీనివాసులు, డిఈ దస్తగిరి, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ శివరాజ్, సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.. అనంతరం చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ గారి జన్మదినం సందర్భంగా పంపిణీ చేసిన సైకిళ్లను గుడిపాలమండలం జడ్పీ హైస్కూల్ లో విద్యార్థులకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, కలెక్టర్ సుమిత్ కుమార్ పంపిణీ చేశారు.

శివుని దర్శించుకున్న కలెక్టర్ సుమిత్ కుమార్.

శ్రీకాళహస్తి, జనవరి 19,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కుటుంబ సభ్యులతో కలసి ఆదివారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ యోగి వేమన కు ఘన నివాళి

నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్...

ప్రజాకవి యోగి వేమన

వేమన పద్యాలు తెలుగు వారికి సుపరిచితం:జిల్లా కలెక్టర్

చిత్తూరు, జనవరి 19: పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పిన ప్రజాకవి వేమన అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా సచివాలయం లోని పాత గ్రీవిన్స్ హాల్ నందు ప్రజా కవి శ్రీ యోగి వేమన జయంతి ని జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్మోహన్ పాల్గొని శ్రీ యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేమన పద్యాలు తెలుగు వారికి సుపరిచితమని, ఆటవెలదిలో సరళమైన రీతిలో హృదయాలకు హత్తుకునే విధంగా పద్య రచన చేశారన్నారు. యోగి వేమన జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 19న రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సమాజ చైతన్యానికి అవసరమైన సలహాలు, సూచనలు, విలువలతో కూడిన రచనలు చేసే వారన్నారు. ప్రతి పద్యానికి విశ్వదాభిరామ వినుర వేమ అనే మకుటంచేర్చారన్నారు. మానవుని హీనస్థితికి కారణమైన వ్యవస్థ లపై తిరుగుబాటు చేశారన్నారు. వేమన రచనల లోని భావాలను బట్టి గొప్ప మానవతావాది గా చూడవచ్చన్నారు. వేమన పద్యాలను ఆంగ్ల,ఐరోపా భాషలన్నింటి లోను మరియు అన్ని ద్రవిడ భాషల్లోనూ అనువదించారన్నారు.ఐక్యరాజ్య సమితి యునెస్కో విభాగం వారు ప్రపంచ బాషా కవుల్లో ఒకరిగా యోగి వేమన ను గుర్తించారన్నారు.ఇది తెలుగు వారికి దక్కిన గొప్ప గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ భాషు,పి ఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశంకు హాజరైన సజ్జల,చెవిరెడ్డి

చిత్తూరు జనవరి19 మనం న్యూస్: ప్రముఖ వ్యాపారవేత్త గణేష్ ప్రసాద్ రెడ్డి నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశంకు వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామక్రిష్ణారెడ్డి హాజరయ్యారు. చిత్తూరులోని కట్టమంచి వద్ద ఆదివారం జరిగిన నూతన గృహప్రవేశ మహెూత్సవానికి వచ్చారు. ఆయనతో పాటు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, చిత్తూరు వైసీపీ ఇన్ చార్జి విజయా నందరెడ్డి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ ఇన్ చార్జి సునీల్ కుమార్ తో పాటు స్థానిక పార్టీ నేతలు అందరూ సజ్జలకు సాదర స్వాగతం పలికారు.

శ్రీకాళహస్తి లో రహదారి భద్రతా మాసోత్సవాలు.

శ్రీకాళహస్తి, జనవరి 19,మనం న్యూస్. తిరుపతి జిల్లా రవాణా అధికారి మురళీమోహన్, శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు లు ఆదివారం ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన కల్పించారు.

ఏర్పేడు సమీపంలోని టోల్గేట్ వద్ద జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఆటోలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి.టి. ఓ మాట్లాడుతూ ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి తీసుకెళ్లరాదని, వాహనానికి సంబంధించి అన్ని రికార్డులు కలిగి ఉండాలని తెలిపారు.

మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ ఆటోలకు సంబంధించిన రికార్డులు వాహన పర్మిట్, ఆర్ .సి, ఎఫ్.సి, ఇన్సూరెన్స్, వాహనం నడిపే వారికి సరియైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రేణిగుంట నుండి నాయుడుపేట వరకు ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మించబడినందున ఆటో డ్రైవర్లు అప్రమత్తతతో వాహనాన్ని నడపాలని, గ్రామాల నుంచి జాతీయ రహదారి కలిసే దగ్గర జాగ్రత్త వహించాలని, జాతీయ రహదారి వెంబడి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా ఎడమవైపున ఉన్న లైన్లోనే వెళ్లాలని సర్వీసు రోడ్డు ఉన్న దగ్గర కచ్చితంగా సర్వీస్ రోడ్లో వెళ్లాలని తెలిపారు. ఈ జాతీయ రహదారిపై వాహనాలు అతివేగంగా వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి పరిస్థితుల్లోనూ వ్యతిరేక మార్గంలో ప్రయాణించరాదని తెలిపారు. ఎవరైనా నియమ నిబంధనలు ఉల్లంఘించి సరైన రికార్డ్స్ లేకుండా వాహనాన్ని నడిపిన కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

కుంబబి శాఖానికి ఆహ్వానం పలికిన టిడిపి నేతలు

వెదురు కుప్పం. మనం న్యూస్ జనవరి 19: వెదురు కుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయితీ వేణుగోపాలపురం హరిజనవాడలో వెలిసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ తురకాణమ్మ దేవస్థానం ను బ్రహ్మోత్సవానికి ఆహ్వానం పలుకుతున్న టిడిపి నాయకులు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బియ్యం రవి మురగయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనులు అందరు సంఘటితం కావాలి

మేయర్ స్రవంతిజయవర్ధన్

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగిన గిరిజన సమ్మెళణం కార్యక్రమం లో ఆదివారం ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ,రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్ శంకరావు తో కలిసి నెల్లూరు నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ గిరిజనులందరు ఒక్కతాటి పైకి వచ్చి జాతి అభివృద్ధి కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గిరిజన జాతి అభివృద్ధి చెందాలి అంటే మన భావితరాలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వాలు అందించే ప్రతి అవకాశన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మనమందరం కలిసి భవిష్యత్ లో అడుగులు వేయాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ అన్నారు.

ప్రచార జాతను జయప్రదం చేయండి

బుచ్చిరెడ్డిపాలెం, జనవరి 19,మనం న్యూస్: ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు నెల్లూరులో జరిగే సిపిఎం పార్టీ 27వ మహాసభలను జయప్రదం చేయాలని నెల్లూరు నుండి బయలుదేరుతున్న ప్రచార జాతను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున కోరారు. ఆదివారం భగత్ సింగ్ కాలనీలో సిపిఎం పార్టీ 27వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో నెల్లూరులో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు. ఈ మహాసభ సందర్భంగా 3వ తేదీన నెల్లూరు పట్టణంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు రాష్ట్ర, జాతియ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సోమవారం మూడు గంటలకు ఈ ప్రచార జాతకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద స్వాగతం పలకాలని ఆయన కోరారు. ఈ ప్రచార జాతకు స్వాగతం పలికేందుకు మండలంలోని సిఐటియు, సిపిఎం పార్టీ కార్యకర్తలు రావాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఆవాజ్ షేక్ జానిబాష, నాయకులు దాత్త శ్రీ కోటయ్య, డివైఎఫ్ఐ నాయకులు కొమ్మి శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మన్ కీ బాత్ 118 ఎపిసోడ్‌ను వీక్షించిన బీజేపీ నాయకులు

బుచ్చిరెడ్డిపాలెం, జనవరి 19,మనం న్యూస్: ప్రియతమ నాయకులు భారత ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశంలోని నూతన విషయాలను భారత ప్రజలు అందరికీ తెలియజేస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ 118 వ ఎపిసోడ్ కార్యక్రమం ను బుచ్చిరెడ్డిపాళెం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రూరల్ మండల అధ్యక్షుడు సిద్ధన.మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వీక్షించిన బి.జె.పి సీనియర్ నాయకులు గండి. రఘురామయ్య,బి.జె.పి జిల్లా అధికార ప్రతినిధి గంజం.పెంచల ప్రసాద్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు షేక్.ఖాదర్ బాషా, ఉపాధ్యక్షుడు షేక్.ఖాసిం, ఓ.బి.సి జిల్లా కార్యదర్శి మహిమలూరు.సతీష్, సీనియర్ నాయకులు పెజ్జాయి.క్రిష్ణారెడ్డి, కొప్పోలు. మస్తానయ్య,వై.రోశి రెడ్డి,నందనవనం.పెంచలయ్య, నీలం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోదండరామ స్వామి దేవాలయం పరిశీలించిన అధికారులు

దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

శాంతిపురం మండలం జనవరి 19 మనం న్యూస్: రాళ్ళబూదుగూరు లోని పురాతన శ్రీ కోదండరామస్వామి వారి దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించారు. కుప్పం నియోజకవర్గం పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీ కోదండ రామస్వామి దేవాలయ అభివృద్ధి కొరకు సుమారు 7 కోట్ల 80 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా విజయవాడ నుండి దేవాదాయ శాఖ అధికారులు పనులు ప్రారంభించడానికి దేవాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు దేవాలయానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఈ దేవాలయాన్ని ఒక పర్యటక ప్రాంతం గా చేయడానికి పూనుకున్నారని, దశలవారీగా 20 కోట్ల రూపాయలతో దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో నారా చంద్రబాబునాయుడు పర్యటనలో భాగంగా నియోజకవర్గం లోని ముఖ్యమైన దేవాలయాలను అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలోని పలు దేవాలయాలను అభివృద్ధి పరచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. త్వరలోనే దేవాలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారి యొక్క ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టిసి వైస్ చైర్మన్ పివిఎన్ మునిరత్నం, దేవాదాయ శాఖ సహాయక కమీషనర్ నెహ్రూ అమరావతి ,డి ఇ చక్రధర్, ఏ ఇ ఆనంద్, సహాయక ఏఇ ధుర్గప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్ర శేఖర్, ఆర్ఎస్ ముని, చంద్ర, జయరాజ్, రామప్ప, చలపతి, కుమార్, సురేష్, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు నాయకుల ం, గ్రామపెద్దలు ,దేవాలయ అర్చకులు రాజగోపాల్

జిల్లాల సమగ్ర ప్రగతి సర్వే లో

చిత్తూరు జిల్లా రెండో స్థానం లో యుండటం అభినందనీయం .

తెలుగుదేశం పార్టీ
తెలుగుదేశం పార్టీ

చిత్తూరు జనవరి 19 మనం న్యూస్: రాష్టం లో అరాచక వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపి కూటమి ప్రభుత్వానికి అధికారం ప్రజలు అప్పగించారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిలీటి సురేంద్ర కుమార్ అన్నారు. శనివారం చిత్తూరు జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌ . శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సీఎం గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి. రాష్టంలో సుపరిపాలన ప్రారంభం అయింది .ప్రజలకు స్వేచ్ఛ లభించింది .ఎవరిపనులు వారు ప్రశాంతం గా చేసుకొంటున్నారు .కేంద్ర ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం , నిధులు అందుతున్నాయి .

రాజధాని అమరావతి లో నిర్మాణ పనులు , పోలవరం ప్రాజెక్ట్ పనులు తిరిగి ప్రారంభం అయినవి .విశాఖ రైల్వే జోన్ పనులు కు శ్రీకారం చుట్టారు .విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ను నిలిపి రూ 11 వేల కోట్లకు పైగా నిధులు ప్యాకేజీ తో పునర్జీవం కు శ్రీకారం చుట్టారు .అన్ని జిల్లాలలో అభివృద్ధి పనులు మొదలు అయ్యాయి . నివాస ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు , డ్రైనేజీ పనులు పనులు చేప్పట్టారు . ఇటీవల గౌ సీఎం గారు జిల్లాల వారీగా సమగ్ర ప్రగతి , మంత్రులు , ఎంపీ లు , యమ్మెల్యే లు , య మ్మెల్సీ ల పని తీరు మీద సమగ్ర సర్వే చేయించారు .అందులో రాష్ట్ర స్థాయిలో మన చిత్తూరు జిల్లాకు టాప్ 2 స్థానం రావడం అభినందనీయం .జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు ,.చిత్తూరు పార్లమెంట్ సభ్యులు , జిల్లా , పార్లమెంట్ పరిధిలోని గౌ . శాసన మండలి సభ్యుడు , గౌ శాసన సభ సభ్యులు కు , గౌ . జిల్లా కలెక్టర్ లకు హృదయపూర్వక అభినందనలు ,వీరందరూ సమన్వయంతో పని చేస్తుండటం , జిల్లా అధికార యంత్రంగాం , కూటమి పార్టీలలోని నాయకులు సహకరిస్తూ యుండటంతో ఈ మంచి ఫలితం లభించింది .జిల్లాలో పోలీస్ యంత్రాగామం సమర్ధవంతంగా పనిచేస్తూ శాంతిభద్రతలు పరిరక్షిస్తున్నారు . అదికూడా మంచి ఫలితాలు రావడానికి దోహద పడుతున్నది . చిత్తూరు ఎంపీ గతం లో ఎప్పుడూ ఏ ఎంపీ చేయని విధంగా మొదటి 6 నెలల కాలంలోనే 5 కోట్లు ఎంపీ ల్యాండ్స్ కింద నిధులు విడుదల చేయించి గ్రామాలు , పట్టణాలలో సిమెంట్ రోడ్లు , డ్రైనేజీ పనులు ప్రారంభింప చేసారు , జిల్లాలో మాంగో బోర్డు ఏర్పాటుకు , కేంద్రీయ విద్యాలయం స్థాపనకు చర్యలు చేపట్టారు .టీడీపీ యమ్మెల్యే లు అందరు వారి వారి నియోజకవర్గాలలో ప్రజలకు అందుబాటులో యుంటూ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రామాల అమలుకు , ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తున్నారు .ముందు ముందుకూడా ఇదే స్పూర్తితో మందుకు వెళుతూ జిల్లా , పార్లమెంట్ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తారనే నమ్మకం ప్రజలలో ఏర్పడింది .ఈ విలేఖరుల సమావేశం లో పార్టీ నాయకులు మోహన్ రాజ్ , గోపాల్ లు పాల్గొన్నారు .

ఏనుగుల దాడిలో ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి మృతి.

రాకేష్ చౌదరి మృతి బాధాకరం... ఎమ్మెల్యే పులివర్తి నాని.

శోకసముద్రంలో కందులువారిపల్లి గ్రామం.

రాకేష్ చౌదరి మృతదేహాన్ని పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

ఆత్మీయత......అంతిమయాత్రలో పాడే మోసిన ఎమ్మెల్యే పులివర్తి నాని.

చంద్రగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లి కి సమీపాన పంట పొలాలలో ఏనుగుల దాడిలో కందుల వారి పల్లి ఉప సర్పంచ్ ఎం రాకేష్ చౌదరి (33)మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు శనివారం అర్ధరాత్రి సమయంలో పరిసర ప్రాంతాలలోని రైతుల పొలాలలో సంచరిస్తున్నాయని సమాచారం రావడంతో కందుల వారి పల్లి పంచాయతీ ఉప సర్పంచ్, చంద్రగిరి మండల ఐ టీడీపీ అధ్యక్షుడు మారుపూరి క్రరీస్ బాబు (రాకేష్ చౌదరి) వాటిని తరిమేందుకు గ్రామల లోని కొంతమంది రైతులతో కలిసి పొలాల వద్దకు చేరుకున్నారు. ఏనుగులను తరిమే ప్రయత్నంలో ఏనుగులు రైతులపై తిరగబడి తరుముకున్నాయి శనివారం రాత్రి ఏనుగుల దాడి చేయడంతో ఒకరు చెట్టు పైకి ఎక్కగా, రాకేష్ చౌదరి పరుగులు తీయగా, టార్చ్ లైట్ వెలుతురు, తెల్ల చొక్కా వేసుకోవడంతో అతనిని వెంబడించి ఏనుగుదాడి చేసింది.. ఏనుగు దాడిలో అక్కడికక్కడే రాకేష్ చౌదరి మృతి చెందాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులకు ఎం రాకేష్ చౌదరి అత్యంత సన్నిహితుడు. ఏనుగుల దాడిలో రాకేష్ చౌదరి మృతి చెందినట్లు స్థానికులు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి సమాచారం తెలపడంతో. ఎమ్మెల్యే పులివర్తి నాని అటవీశాఖ, పోలీస్ అధికారులను, టిడిపి నాయకులు, కార్యకర్తలను అప్రమత్తం చేశారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు అధికారులను,నాయకులను అడిగి తెలుసుకున్నారు. హుటాహుటిన ఎమ్మెల్యే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రాకేష్ మృతదేహాన్ని పరిశీలించి ఎమ్మెల్యే పులివర్తి నాని కన్నీటిపర్యంతమయ్యారు. రాకేష్ చౌదరికి,తల్లి జ్యోతి,భార్య లక్ష్మి, ఏత్రిక సంవత్సరాల కుమార్తె ఉన్నారు. రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యులు పరామర్శించి, ఓదార్చి, మీకు అండగా మేముంటామని ధైర్యంచెప్పి భరోసా ఇచ్చారు. పోస్టుమార్టం నిమిత్తం రాకేష్ మృతదేహాన్ని చంద్రగిరి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. రాకేష్ కుటుంబ సభ్యులు చంద్రగిరి పోలీస్ స్టేషన్ కు వచ్చే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుబ్బరామిరెడ్డి తెలిపారు.

ఆత్మీయత.....అంతిమయాత్ర..... అంతిమ వీడ్కోలు

చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో ఎం రాకేష్ చౌదరి మృతదేహానికి వైద్యులు శవపరీక్షలు చేసిన అనంతరం భౌతికాయాన్ని మాడిమానుగడ్డ లోని రాకేష్ స్వగృహానికి తరలించారు. మాడిమానుగడ్డ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాకేష్ భౌతికాయానికి ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి, పులివర్తి వినిల్, శ్యాప్ చైర్మన్ ఏ రవి నాయుడులు పార్టీ కండువాను కప్పి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాకేష్ చౌదరి మరణం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నానికుటుంబ సభ్యులు,శ్యాప్ చైర్మన్ ఏ.రవి నాయుడు, డాలర్ దివాకర్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్ గౌస్ బాషా, ఏజీ పల్లి బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా చేరుకొని అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని దగ్గరుండి..... అన్ని తానై.... రాకేష్ చౌదరి అంతిమయాత్రలో పాడే మోసి..... కార్యకర్త ఋణం తీర్చుకున్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తపై ఆప్యాయతను, అనురాగాన్ని చూపి ..... అంతిమ వీడ్కోలు పలికారు.

మున్సిపల్ ప్రకాశం పార్క్‌లో స్వచ్ఛ ఆంధ్ర దివాస్

తిరుపతి జనవరి 19 మనం న్యూస్ తిరుపతి మున్సిపల్ ప్రకాశం పార్క్ లో స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ మరియు నగర టిడిపి నాయకులు వాకర్స్ అసోసియేషన్ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. తిరుపతి కపిల్ తీర్థం మార్గంలో గల మున్సిపల్ ప్రకాశం పార్కు వాకర్స్ అసోసియేషన్ నాయకులు జగన్నాథం మరియు టిడిపి నాయకులు క్లీన్ %ఽ% గ్రీన్ మరియు మానవ హారం ఏర్పాటు, మరియు ప్రకాశం పార్క్,ఎన్టీఆర్ స్టాట్యూ తిమ్మి నాయుడుపాలెం , ఎన్టీఆర్ సర్కిల్ టౌన్ క్లబ్ నందు క్లీన్ %ఽ% గ్రీన్ మరియు చెట్లు నాటు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమము నందు తిరుపతి నగరపాలక సంస్థ కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్ మరియు పార్లమెంట్ సభ్యులు నరసింహా యాదవ్ , సాప్ చైర్మన్ రవి నాయుడు , మరియు కమిషనరు అతిథిగా పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ , కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ మరియు మక్కి యాదవ్ మరియు రఫీ , జగన్నాథం , కో- ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో దుర్మరణం చెందిన నారావారి పల్లె టీడీపీ యువ నాయకుడు..

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...

మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు

ఘటనాస్థలికి చేరుకుని మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి అభినందనలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ

చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబానికి అత్యంత సన్నిహితుడు..,నారావారి పల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మారు పూరి రాకేష్ చౌదరి ఏనుగుల దాడిలో దుర్మరణం చెందడం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారాయన. అంతేకాకుండా ఘటనాస్థలికి చేరుకుని మృతుడు భౌతిక దేహాన్ని పరిశీలించి.., రాకేష్ చౌదరి ఏనుగుల దాడిలో దుర్మరణం చెందడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గం అటవీప్రాంతంతో మమేకమై ఉందనీ.., పంటపొలాలు అడవులకు సమీపంలో ఉన్నాయని..,ఈ విషయాన్ని సంబంధిత అధికారులు గుర్తించి.., ఏనుగులు పొలాల్లోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ తెలియజేశారు. బాధిత కుటుంబానికి తామంతా అండగా నిలుద్దామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు.

డయల్ యువర్ కమిషనర్ మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

డయల్ యువర్ కమిషనర్ మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జనవరి 20వ తేది సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాదులు ఇచ్చే వారి కోసం ఉదయం 10:30 నుండి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.

టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ వెబ్ సైట్ ను ప్రారంభించిన డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి:: ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ వెబ్ సైట్ ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక డాలర్స్ గ్రూప్ కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో రాణించాలంటే ప్రాథమిక స్థాయిలో టెన్నిస్ బాల్ క్రికెట్ లోనే శిక్షణ ఉంటుందన్నారు. అంత ప్రాధాన్యత గల టెన్నిస్ బాల్ క్రికెట్ కు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఔత్సాహికుల కోసం ప్రత్యేక వెబ్ సైట్ ను పొందించడం అభినందనీయమన్నారు. యువ క్రికెటర్లు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ సురేష్, జనరల్ సెక్రటరీ ఆర్ డి ప్రసాద్, జాయింట్ సెక్రటరీ అజయ్ కుమార్, తిరుపతి జిల్లా సెక్రటరీ మనోహర్, సభ్యులు పాల్గొన్నారు.

పలమనేర్ వాసవి క్లబ్ నూతన అధ్యక్షురాలిగా రమ్య హరీష్

Vasavi Clubs International
AN ISO 9001:2015 CERTIFIED SERVICE ORGANISATION
Regd.No.800/2008
Dist. V 211A, Region 02 Zone 01
Vasavi Club Vanitha
President
CHIEF GUEST
DISTRICT GOVERNOR
PRO
SECRETARY

పలమనేరు జనవరి 19 మనం న్యూస్: సేవా కార్యక్రమాలలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న వాసవి వనిత క్లబ్. ఎన్నో సంవత్సరాల నుండి, వాసవి వనిత క్లబ్ చే, వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. ఆనవాయితీలో భాగంగా... సంవత్సరంకు ఒకసారి క్లబ్ ప్రెసిడెంట్ ను ఎన్నుకోవడం జరుగుతుంది. ఆర్యవైశ్య మండలి అధ్యక్షుడు ఆర్ వి సుభాష్ చంద్రబోస్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా . ఈ రోజు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుగా భాగీరథి రమ్య హరీష్ ను ఎన్నుకోవడం జరిగింది.శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రామకృష్ణ, జిల్లా గవర్నర్ యశస్వి గుప్తా చేతుల మీదుగా....రమ్య హరీష్ ను వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమ్య రమేష్, ఉషా ప్రకాష్, దీప్తి బాలాజీ, కవిత కుమార్, విజయ ప్రసాద్, లక్ష్మి రాజు ఆర్ మాధవి గారు మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పలమనేర్ లోని గర్ల్స్ హైస్కూల్లో వంట రూము పై కప్పు ఉరుస్తూ ఉండడంతో, ఆ కప్పు వేయడానికి వాసవి వనిత క్లబ్ చే విరాళం అందించడం జరిగింది అంతేకాక మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ. చేసిన గురజాల జగన్మోహన్

గుడిపాల జనవరి 19 మనం న్యూస్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ జన్మదినం సందర్భంగా ఉచితంగా పంపిణీ చేసిన సైకిళ్లను పంపిణీ ఆదివారం నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ పేద ప్రజలకు విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతోనే తన జన్మదిన రోజున పేద ప్రజల కోసం ఉచితంగా తోపుడుబండ్లు టీ స్టాల్ లో ఎలక్ట్రిక్ ఆటోలు ఎలక్ట్రిక్ స్కూటర్లు సైకిల్లు పంపిణీ చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మాజీ ఎమ్మెల్యే గాంధీ సీనియర్ నాయకులు బాలాజీ నాయుడు నాయకులు అనిల్ కుమార్ హరి ప్రసాద్ రవి నాయుడు గోవింద గౌడ్ గోపి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

టిటిడి ట్రెస్టులకు రూ.6 కోట్ల విరాళం

తిరుమల,జనవరి19,మనం న్యూస్:చెన్నైకి చెందిన దాత వర్ధమాన్ జైన్ ఆదివారం టిటిడి ట్రస్టులకు రూ.6 కోట్లు విరాళంగా అందించారు.తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆయన ఎస్వీబీసీ కోసం రూ.5 కోట్లు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కోసం రూ. కోటి విలువైన డిడిలను టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు.టిటిడి ట్రస్టులకు గతంలో దాత అనేక మార్లు విరాళంగా అందజేశారు.

భక్తజన సంద్రమైన గంగమ్మ ఆలయం.

చౌడేపల్లి జనవరి 19 మనం న్యూస్: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ఉదయాన్నే ఆలయ వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం అలంకరణ నిర్వహించారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలోని క్యూ లైన్ లోని భక్తులతో కిటకిటలాడాయి రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక తమిళనాడు నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను కలిసిన శ్రీకాళహస్తి ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్.

శ్రీకాళహస్తి, జనవరి 19,మనం న్యూస్. రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విజయవాడ నోవటల్ హెూటల్ లో శ్రీకాళహస్తి ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మర్యాద పూర్వకంగా కలిశారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రసాదాలు అందించి, శ్రీకాళహస్తి మహాశివరాత్రి ఉత్సవాలకు వారిని రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంలోఅక్కడే ఉన్న కేంద్ర మంత్రులు కింజవరపు రామ్మోహన్ నాయుడు, బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తికి ఆహ్వానించారు. కేంద్ర మంత్రులు స్పందించి శ్రీకాళహస్తికి వచ్చినప్పుడు ఎంజీఎం హాస్పిటల్ ని ఎంజిఎం విద్యాసంస్థలను సందర్శిస్తామని తెలిపారు.

షఫీ అన్న కూతురు వివాహ వేడుకలో పాల్గొన్న టీడీపీ నాయకులు.

శ్రీకాళహస్తి, జనవరి 19,మనం న్యూస్.పట్టణ మైనార్టీ అధ్యక్షుడు. షఫీ. అన్న కూతురు వివాహానికి టీడీపీ నాయకులు హాజరై పెళ్లి కొడుకుకి పెళ్లి కూతురుకి షాదీ ముబారక్. వివాహ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ నాయకులు. పట్టణ అధ్యక్షులు. విజయ్ కుమార్ నాయుడు. మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్. చెంచయ్య నాయుడు. క్లస్టర్ ఇంచార్జ్. కంట రమేష్. రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాక కార్యదర్శి,షాకీర్ అలీ,ఖాదర్ బాషా, బషీర్,ఖలీల్ భాషా, ప్రవీణ్, మధుసూదన్ రావు,మీర్జా, షాజీద్, మీర్జా, ముజీబ్,నయీమ్,అల్లా బక్షా తదితరులు వివాహ వేడుకలో పాల్గొన్నారు.

కృష్ణ ఆచారి కి నివాళి అర్పించిన బియ్యపు మధుసూదన్ రెడ్డి.

శ్రీకాళహస్తి,జనవరి 19,మనం న్యూస్. పట్టణం పీర్ల చావిడి వీధిలో వివిధ ఆలయాలకు ధ్వజస్తంభం శిఖర కలశాలు తయారుచేసే విశ్వబ్రాహ్మణుడు కీ:శే: ఏ కృష్ణ ఆచారి అనారోగ్యంతో మరణించారు. ఆదివారం వారి చిత్రపటానికి శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుపూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షునిగా సిద్దయ్య

బి కొత్తకోట జనవరి 19 మనం న్యూస్: బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ గారి ఆదేశంతో అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మిద్దేపల్లె బాలాజీ గారి ఆధ్వర్యంలో తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పెద్దపాలెం సోముశేఖర్ గారు నియోజకవర్గ ఇంచార్జ్ పెద్దపాలెం మల్లికార్జున గారి సమక్షంలో

బి.కొత్తకోట మండల అధ్యక్షులుగా గుంటిపల్లి సిద్దయ్యా గారిని, ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.తరువాత ఆయన మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక బెహన్ మాయావతి గారి నాయకత్వంలో %ంష ర్ ఎఎ% ముస్లిం క్రిష్టియన్లకోసం శక్తి వంచన లేకుండా కృషి చేసి బహుజనులను అధికారం వైపు నడిపిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో %దీ్రా% నాయకులు కార్యకర్తలు,%జూఎ% నరసింహులు, పలక రఘు,పలక సంతోష్ భాస్కర్ ,బిల్కు,శ్రీను,రాజు, మోహన,హరి,శ్రీనాథ్, సూరి, గోవర్ధన్,రామాంజి,అంజి,దాస్ శ్రీన,గారు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల,19 జనవరి,మనం న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ఆదివారం ఉదయం నైవేద్య విరామ సమయం అనంతరం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు అందులో ప్రధానంగా రాష్ట్ర మంత్రి సంజీవరెడ్డిగారి సవిత, తెలంగాణ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, సినీ నిర్మాత డి.వి.వి దానయ్య, సీరియల్ నటుడు రాజ్ కుమార్, సంక్రాంతికి వస్తున్నాం చిత్ర బృందం నటీనటులు మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూడి, దిల్ రాజ్, బులిరాజు రేవంత్, శ్రీనివాసులు రెడ్డి,

వేరు వేరుగా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

లారీ ను ఢీకొన్న కారు.. ఇద్దరు చిన్నారులు మృతి.

ముగ్గురికి తీవ్ర గాయాలు

చంద్రగిరి: మండలంలోని పన పాకం పంచాయితీ జక్కం వారి పల్లి వద్ద పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి పై ఆదివారం సాయంత్రం లారీని ఢీకొన్న కారు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు మృతి, నలుగురికి తీవ్ర పాలయ్యారు. చంద్రగిరి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కోయంబత్తూరు నుండి కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తుండగా. జక్కం వారి పల్లి వద్ద పాత రహదారిపై తిరుపతి నుంచి చిత్తూరుకు వెళుతున్న లారీని కారు ఢీకొంది. కారు లారీ కింద భాగంలోకి చో చుకుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న బాలుడు జీవన్(10), బాలిక విశ్వ(6) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. కార్తికేయ, సతీష్, కళై వేణి, ఐశ్వర్యాలు తీవ్ర గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని నేషనల్ హైవే అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు రుయా హాస్పిటల్ వైద్యులు తెలిపారు. మృతి చెందిన చిన్నారుల మృతదేహాలను, శవ పరీక్ష నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సుబ్బరామిరెడ్డి తెలిపారు.

స్విమ్స్, విష్ణు నివాసంలలో టిటిడి ఈవో ఆకస్మిక తనిఖీలు

తిరుపతి(టీటీడి),జనవరి19,మనం న్యూస్: రోగులకు వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్, టిటిడి భక్తుల వసతి గృహం విష్ణు నివాసంలలో టిటిడి ఈవో జె.శ్యామల రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదివారం వేకువ జామున నిర్వహించిన తనిఖీల్లో టిటిడి ఈవో వెంట టిటిడి అధికారులు, స్విమ్స్ అధికారులు ఉన్నారు. ముందుగా స్విమ్స్ ఆసుపత్రిలో టిటిడి ఈవో, టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం తనిఖీలు చేపట్టారు. రాత్రి సమయాల్లో వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. స్విమ్స్ లోని వార్డుల్లో ఆయా షిఫ్ట్ లలో విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాలను సూచిక బోర్డుల్లో తప్పనిసరిగా పొందుపరచాలని ఈవో అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, భోజన సౌకర్యాలపై ఈవో రోగులను అడుగగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం స్విమ్స్ లోని అత్యవసర సేవల విభాగం, నెఫ్రాలజీ వార్డు, ఐసియూ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, కార్డియాలజీ, ఆర్ ఐ సి యూ తదితర వార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో,తిరుపతి జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం, స్విమ్స్ డైరెక్టర్ డా.ఆర్వీ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తదితర అధికారులు ఉన్నారు.

విష్ణు నివాసంలలో ఈవో తనిఖీలు

తిరుపతిలోని శ్రీవారి భక్తుల వసతి సముదాయమైన విష్ణు నివాసంలో భక్తులకు అందుతున్న వసతి సదుపాయం, తదితర సౌకర్యాలను ఆదివారం వేకువ జామున టిటిడి ఈవో, జేఈవో పరిశీలించారు. విష్ణు నివాసంలో గదుల కొరత కారణంగా హాలు, సెల్లార్ లో ఉన్న భక్తులతో ఈవో మాట్లాడారు. సుదూర ప్రాంతాల నుండి శ్రీవారి దర్శనం కోసం వచ్చామని, సర్వదర్శనం టోకెన్లు పూర్తి అయిన నేపథ్యంలో తిరుమలలోని క్యూలైన్ల ద్వారా వెళ్లి దర్శనం చేసుకునేందుకు వెళ్తున్నామన్నారు. సోమవారం తిరుమలలోని క్యూలైన్లలోకి నేరుగా వెళ్లి శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉన్న సమాచారం ఉందా అని ఈవో భక్తులను అడుగగా, విష్ణు నివాసంలో శ్రీవారి దర్శనానికి సంబంధించిన సమాచారంపై నిరంతరం ప్రకటనలు ఇస్తున్నారని తెలిపారు.

సోమవారం రోజున తిరుమల క్యూలైన్లలోకి నేరుగా వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకోవచ్చనే సమాచారాన్ని భక్తులకు నిరంతరం చేరవేసేలా మైకులు ద్వారా ప్రకటనలు ఇవ్వాలని ఈవో అధికారులను ఆదేశించారు.

టిటిడి ఈవో చేపట్టిన తనిఖీల్లో టిటిడి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి పరిరక్షణకై సామూహిక దీక్షలు

సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

జయప్రదం చెయ్యాలని కరపత్రాలు పంపిణీ

మదనపల్లి జనవరి 19,మనం న్యూస్: మదనపల్లె సర్వజన బోధనాసుపత్రిని ప్రయివేట్ పరం కాకుండా పరిరక్షణ కోసం జరుగుతున్న సామూహిక దీక్షలు జయప్రదం చెయ్యాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం మదనపల్లి సర్వజన బోధన ఆసుపత్రి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నిర్వహించాలని నిర్వహిస్తున్న సామూహిక దీక్షలు ప్రచార కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి గత వందేళ్లుగా ఎంతో మంది పేద రోగులకు వైద్య చికిత్సలు అందించి చరిత్రలో నిలిచిపోయిందన్నారు. పీలేరు, తంబళ్లపల్లి, పుంగనూరు నియోజకవర్గ ప్రజలతో పాటు కర్ణాటక ప్రాంత ప్రజలు కూడా ఇక్కడికే వచ్చి వైద్యం చేయించుకుంటారన్నారు. మదనపల్లి ధర్మాసుపత్రి గా పేరుగాంచిన ప్రభుత్వ ఆసుపత్రిని గత ప్రభుత్వం జిల్లా ఆసుపత్రిగా, తర్వాత రోజుల్లో సర్వజన బోధనాసుపత్రిగా అభివృద్ధి చేయడంతో ప్రజలందరూ హర్షించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైద్యశాలకు గ్రహణం పట్టిందని, ఇక్కడున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి ని ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సర్వజన బోధనా ఆసుపత్రి వల్ల మెరుగైన వైద్య సేవలు పొందే అవకాశం వస్తుందని, దూర ప్రాంతాలకు వెళ్లడం, సకాలంలో వైద్యం అందక చనిపోవడం లాంటి బాధల నుండి విముక్తి ఉంటుందని భావించిన ప్రజలపై కూటమి ప్రభుత్వం పిడుగు వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోధనా ఆసుపత్రిని కాపాడుకోవడానికి ప్రజలు అందరూ ఐక్యంగా పోరాటం చెయ్యాలని సిపిఎం ప్రారంభం చేసిన ఉద్యమానికి మద్దతివ్వాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి రక్షణకై జరుగుతున్న సామూహిక దీక్షలను జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు ప్రభాకర్, మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో పేదలను వివిధ రకాల పరీక్షల పేరిట దోచుకుంటున్నారన్నారని, పేదలకు అండగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ని కూడా ప్రైవేటుపరమైతే ఇక సామాన్యుడు వైద్యం చేసుకునే పరిస్థితి ఉండదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని సర్వజన బోధన ఆసుపత్రి గా ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం జరుగుతున్న ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, రఘునాథ్, వెంకటరమణ నాయుడు, నారాయణ, నవాజ్, రమణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు డిమాండ్

సీఐటీయూ లో చేరిన 50 మంది మున్సిపల్ కార్మికులు

మదనపల్లి, జనవరి 19,మనం న్యూస్: మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టౌన్ హాల్ నందు మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న శ్రీనివాసులు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు 17 రోజుల సమ్మె సందర్భంగా హామీలు, జీవోలు రాతపూర్వకంగా ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని 7 నెలల నుండి కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నా స్పందన లేదన్నారు. మరణించిన కార్మికులకు రెండు లక్షలు ఎక్స్రేషియా, ప్రమాదంతో మరణించిన కార్మికులకు ఏడు లక్షలు, రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలన్నారు. పెండింగ్ లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ సమస్య పరిష్కరించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం, జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు, డైలీ వేజ్ కార్మికులకు రూ.26వేల జీతం ఇవ్వాలి అని అన్నారు. కార్మికులకు పనిముట్లు బట్టలు, సబ్బులు చెప్పులు శానిటైజర్లు, మాస్కులు గ్లౌజులు, చీపుర్లు వెంటనే ఇవ్వాలన్నారు. 279 జీవో ప్రకారం 250 నుంచి 500 జనాభా నివసిస్తున్న చోట ఆరు మంది కార్మికులను పనిలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు రాజేశ్వరి, మధురవాణి, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, రఘునాథ్, మున్సిపల్ కార్మికులు కృష్ణప్ప, రమణ, పార్వతి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన 50 మంది మదనపల్లి మున్సిపల్ కార్మికులు

మదనపల్లి మున్సిపల్ పరిధిలో పని చేస్తున్న కార్మికులు 50 మంది సీఐటీయూ లో చేరారు. ఆదివారం టౌన్ హాల్ లో జరిగిన మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం లో పట్టణంలో ఉన్న ఆరు డివిజన్ల నుండి కార్మికులు పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు పి.రాజేశ్వరి, డి.ప్రభాకర్ రెడ్డి, నాయకులు మధురవాణి లు సీఐటీయూ కండువా వేసి అహ్వానించారు.

మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) నూతన మదనపల్లి కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా కే.చలపతి నాయుడు, ప్రధాన కార్యదర్శి గా ఎం. సాంబశివ నాయక్, ఉపాధ్యక్షులుగా రాజు, గోపాల్, నరసింహులు, చిన్న రెడ్డెప్ప, బాలకృష్ణ, సహాయ కార్యదర్శులుగా శ్రీరాములు, మునుస్వామి నాయక్, చంద్ర, కోశాధికారి గా పి.రామకృష్ణ తో పాటు మరో 8 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అభివృద్ధికి చిరునామా చంద్రన్న పాలన

శ్రీనరేంద్ర మోడీ ప్రధానమంత్రి సహాయ సహకారాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని పరుగులు తీయుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు

గతంలో రాష్ట్ర విధ్వంసానికి రాక్షస పాలనకు చిరునామా జగన్ పాలన- గొల్ల నరసింహ యాదవ్ గారు

తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మాట్లాడుతూ....

నమస్తే గత %జూ% ప్రభుత్వ హయంలో ఆర్థికంగా కోలుకోలేని విధంగా చేసి అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారు. అలాగే అన్ని రంగాల్లో రాష్ట్రం వెనుకబడిన పరిస్థితి చేశారు. మన %ూరా జవీ% గారు ఇపుడిపుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను, అలాగే దారి తప్పిన పాలనను, అలాగే అభివృద్ధి వైపు దృష్టి సారించి గాడిలో పెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా ఇళ్ల స్థలాలను ఇవ్వడానికి నిర్ణయించారు. %జవీ% గారికి తోడుగా మన యువమంత్రి లోకేష్ గారు తనవంతు శక్తి వంచన లేకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. లోకేష్ గారు ఎన్నికల %ఖిఅటవర్% లో లేని ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం తీసుకు రావడం చాలా గొప్ప విషయం. లోకేష్ గారు యువతకు ఉపాధి కల్పన కోసం, విద్యుత్ రంగంలో గ్రీన్ ఎనర్జీ లో ఉపాధి అవకాశాల కోసం, సౌర విద్యుత్ రంగాల్లో యువతకు %ంఎఅశ్రీశ్రీ%, ఉపాధి కోసం, అలాగే రాష్ట్రానికి %ఌ% తీసుకు రావడానికి, పరిశ్రమలు రావడానికి, అలాగే %ంఎఅశ్రీశ్రీ నవజవశ్రీశీజూఎవత్% కోసం, అలాగే కేంద్ర ప్రభుత్వంతో కూడా సఖ్యతన ఉంటూ కొత్త నిన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు మొదటి విడతగా 11440 కోట్ల రూపాయలు, అలాగే మొన్న విశాఖపట్నంలో ప్రధాని చేతుల మీదుగా 2.10 లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టులు, ఇందులో రైల్వే, రోడ్లు, %ఌ% , పోర్టులు , విమానాశ్రయంల

అభివృద్ధి ఇలా అనేక పథకాలు రాష్ట్రానికి తెచ్చారు. అలాగే రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి పనులు ప్రధానికి వివరించి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించడానికి ఆహ్వానించారు. లోకేష్ గారి మా నసపుత్రిక అయిన టిడిపి పార్టీ సభ్యత్వం రికార్డు స్థాయిలో ఒక (1) లక్ష సభ్యత్వాలు దాటి తీసుకొన్న కార్యకర్తల కోసం ఇన్సూరెన్స్ తో సహా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ఇటువంటి క్లిష్టమైన పరిస్థితిలు రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిస్థితులలో మనమంతా లోకేష్ గారి వెన్నంట నిలిచి అటు %ఱణూ% పార్టీ అట్టడుగు స్థాయి నుండి తిరుపతి జిల్లా తో పాటు, రాయలసీమ జిల్లాల్లో బలోపేతం చేసుకొంటూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను అలాగే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, అలాగే పరిపాలనలో మనవంతు సహకారం అందిస్తూ %జవీ% గారి మానసపుత్రిక విజన్ 2047 ప్రజలకు వివరిస్తూ, అలాగే %జూ% నాయకులు ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారం ఎప్పటికప్పుడు సమర్థవంతంగా తిప్పి కొడుతూ ముందు ముందు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం అవుతూ ముందుకు వెళ్లాలని కోరుతున్నా%శీ%. త్వరలో వీటన్నింటినీ అధిగమించి మన నాయకత్వం టిడిపి నాయకులు, కార్యకర్తలకు అన్ని రకాలుగా ప్రాధాన్యత కల్పిస్తు%శీ%ది. %జూ% పాలనలో నాతో పాటు అనేక మంది నాయకులు, కార్యకర్తల పై తప్పుడు కేసులు పెట్టి అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి ఇప్పటికీ మనం కోర్టుల చుట్టూ తిరుగుతున్నా%శీ% .అందరికీ న్యాయం జరుగుతుంద. యెవరూ నిరుత్సాహ పడవలసిన పని లేదు

రాష్ట్రంలో వివిధ వర్గాలకు ఎన్నాళ్ళ గాను పెండింగ్ లో ఉన్న 6700 కోట్లు బకాయిలను, బిల్లుల చెల్లింపులతో లక్షల మందికి సంక్రాంతి సంతోషాలని ఇచ్చిన ముఖ్యమంత్రి ఇందులో ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, విద్యార్థులు, చిన్న కాంట్రాక్టర్లకు 3225 కోట్లు చెల్లింపు చేసి పండుగ సంతోషంగా జరుపుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్స్ కు 788 కోట్లను చెల్లింపు చేశారు. 10 లక్షల లోపు ఉన్న కాంట్రాక్టర్లకు బిల్లులు 506 కోట్ల రూపాయలను చెల్లించారు. విద్యుత్ శాఖ డిస్కామ్ లకు 500 కోట్లను చెల్లించారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఆసుపత్రులకు 400 కోట్లు చెల్లించారు. అమరావతి రైతులకు కౌలు 244 కోట్లు చెల్లించారు. డ్రగ్స్, మెడిసిన్స్ కు 100 కోట్లు చెల్లించారు.

ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అన్ని జిల్లాలతో అభివృద్ధి వికేంద్రీకరణ ఇదే కుటుంబం ప్రభుత్వ విధానం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎలక్ట్రానిక్స్ హబ్ గా పరిశ్రమలను అభివృద్ధి పరిచి నిరుద్యోగాన్ని తగ్గించడానే లక్ష్యంగా తీర్చిదిద్దుతున్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లా అని ఆటోమొబైల్ హబ్ గా అనేక పరిశ్రమలను అభివృద్ధి పరిచారు, కర్నూలు ఉమ్మడి జిల్లాలో రెన్యువబుల్ ఎనర్జీ/ డ్రోన్ హబ్ గా పరిశ్రమలను అభివృద్ధి పరిచారు. నెల్లూరు డైవర్సిఫైడ్ ఇండస్ట్రీ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారు, ప్రకాశం పేపర్ మ్యానుఫ్యాక్చరింగ్, బయోఫియల్ హబ్ గా అభివృద్ధి పరిచారు. గుంటూరు కృష్ణ ఉమ్మడి జిల్లాలను రాజధాని ప్రాంతంగా అభివృద్ధి పరిచారు, ఉభయగోదావరి జిల్లాలను పెట్రో కెమికల్స్ అండ్ ఆక్వా హబ్ గా అభివృద్ధి చేశారు, ఉత్తరాంధ్ర ఐటీ, ఫార్మా, మెడికల్ డివైసెస్ హబ్ గా అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రోడ్లు నిర్మాణం విస్తరణ పనులు రూ 4593 కోట్లతో పనులు ప్రారంభించారు. ఇదంతా కూడా కూటమి ప్రభుత్వం సారథ్యంలోని ముందుకు పోవడం జరుగుతుంది. వైసిపి ప్రభుత్వం లాగా కేసులు మాఫీ కోసం కేంద్ర ప్రభుత్వ మెడలు వంచుతాను అని ప్రజలకు అబద్ధాలు చెప్పి జగన్ రెడ్డి కేసులు మాఫీ కోసం కేంద్రం కాళ్లు పట్టుకోవాల్సి వచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడినాక ప్రజలు అభివృద్ధి ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి మంచి సహకారంతో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అధికారంలోనున్న కూటమి ప్రభుత్వం ముందుకు కొనసాగుతున్నది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నారు.

కార్యక్రమంలో బీసీ నాయకులు ఈ హేమంత్ కుమార్, కట్ట జయరాం యాదవ్, చిత్తూర్ రవిశంకర్, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి భూముల రీసర్వే



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా భూముల రీ సర్వే సోమవారం నుంచి ప్రారంభం కానుంది. పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలో మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేశారు. మంగళగిరి, తాడేపల్లి మండలాలు కార్పొరేషన్‌లో కలవడం వల్ల సర్వేనుంచి ఈ మండలాలను మినహాయించారు. గత ప్రభుత్వ హయాంలోనే వట్టిచెరుకూరు, పెదనందిపాడు మండలాల్లోని అన్ని గ్రామాల్లో సర్వే పూర్తయింది. దీంతో ఈ మండలాలను కూడా ఎంపిక చేయలేదు. 14 మండలాల్లో 14 గ్రామాలను ఎంపిక చేశారు. రోజుకు 20 ఎకరాలే రెవెన్యూ సిబ్బంది రీ సర్వే నిర్వహిస్తారు. మండలంలో ఒకగ్రామాన్ని సర్వేకు ఎంపిక చేశామని సర్వే శాఖ అసిస్టెంట్ డైరక్టరు ఎ.పవన్ కుమార్ తెలిపారు. ఎంపిక చేసిన గ్రామాల వివరాలు ఇలా ఉన్నాయి. లచ్చన్నగుడిపూడి (తాడికొండ మండలం), మందపాడు (మేడికొండూరు), వడ్డమాను (తుళ్లూరు), జడవల్లి (పొన్నూరు), పెరికలపూడి (దుగ్గిరాల), మంచాల (చేబ్రోలు), కాంద్రుపాడు (కాకుమాను), మెరికపూడి (ఫిరంగిపురం), మల్లాయపాలెం (ప్రత్తిపాడు), అనమర్లపూడి (పెదకాకాని), చినపలకలూరు (గుంటూరు పశ్చిమ), పెదరావూరు (తెనాలి), జొన్నలగడ్డ (గుంటూరు తూర్పు), కుంచవరం (కొల్లిపర) ఉన్నాయి. ఒక్కో గ్రామంలో 200 నుంచి 250 ఎకరాలను తొలుత సర్వే చేయాలని నిర్ణయించామని పవన కుమార్ తెలిపారు. రోజుకు కేవలం 20 ఎకరాలను మాత్రమే సర్వే చేయాలని ప్రభుత్వం సూచించింది. సర్వేలో తొలి విడతగా ప్రభుత్వ భూములు, చెరువు, పోరంబోకు భూములు, అసైన్డు వివరాలను కూడా నమోదు చేస్తారు. ప్రధానంగా గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ, చెరువు, కుంటలు, పోరంబోకు భూములు వివరాలను ఇప్పటికే ఎంపిక చేశారు. అంతేగాక ఇప్పటికే 14 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఏ భూములు ఎవరి అధీనంలో ఉన్నాయి? ప్రభుత్వం ఎవరికి పంపిణీ చేసింది? ఎవరు అనుభవిస్తున్నారనే వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. రెవెన్యూ అధికారులు తొలుత ఈ సమాచారం నమోదు చేసిన తరువాత సర్వేకు సంబంధించి రైతులకు సమాచారం ఇస్తారు. జిల్లాలో మొత్తం 173 గ్రామాలు ఉండగా గత ప్రభుత్వ హయంలో 62 గ్రామాల్లో సర్వే పూర్తయింది. 64 గ్రామాల్లో అనేక సమస్యలొచ్చాయి. గతంలో గ్రామసభలు నిర్వహించి సర్వే వివరాలను రైతులకు వివరించి వారితో లిఖితపూర్వకంగా వివరాలు తీసుకుని నమోదు చేశారు. అప్పట్లో అనేక వివాదాలు రావడంతో ప్రస్తుతం సర్వేలో వివాదాల పరిష్కారం దిశగా నిర్వహించాలని నిర్ణయించారు. ఒకేసారి గ్రామం మొత్తం సర్వే చేయకుండా దశల వారీగా రోజుకు గరిష్టంగా 20 ఎకరాలను మాత్రమే ఎంపిక చేశారు. దాదాపు 160 రోజుల పాటు సర్వే చేసేందుకు ప్రభుత్వం అధికారులకు గడువు ఇచ్చింది. సర్వే ప్రారంభంకు ముందే స్థానిక రైతులకు పూర్తి సమాచారం ఇవ్వడం, దండోరా, టాంటాం ద్వారా ముందస్తుగా తెలియజేయడం, వారి వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా ప్రభుత్వ రికార్డులో ఉన్న వివరాలను సరిచూసుకుని హక్కుపత్రాలను నిర్ధారిస్తారు. వివాదాలు వస్తే మొబైల్ మేజిస్ట్రేట్‌తో పాటు వివిధ హోదాల్లో ఉన్న ఉన్నతాధికారులకు కూడా భూ యజమానులు ఫిర్యాదు చేయవచ్చు. సర్వేకు సంబంధించి ఒక్కో బృందంలో ఇద్దరు విలేజ్ సర్వేయర్లు, విలేజ్ రెవెన్యూ అధికారి (విఆర్‌ఒ), గ్రామ రెవెన్యూ సహాయకుడు (విఆర్‌ఎ) ఉంటారు. ఇదేవిధానంతో నాలుగు బృందాలను నియమిస్తారు. ఒక బృందం భూ యజమానులకు, ప్రభుత్వానికి మధ్య సమాచారం అందిస్తారు. సర్వే బృందాలు ఆయా భూ యజమానులకు ముందుగా నోటీసు ఇవ్వడం, భూ యజమానితో పాటు ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వడం, గ్రామంలో ఉన్న రైతులందరికి కలిపి వాట్సాప్ గ్రూపు రూపొందించడం, తహశీల్దార్, సర్వేయర్లు గ్రామాన్ని సందర్శించి గ్రామాన్ని 200 నుంచి 250 ఎకరాలను బ్లాకులుగా విభజించి ప్రతి గ్రామానికి నాలుగు బృందాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

దేశంలోనే తొలి ఈ-ట్రాక్టర్

ఎలక్ట్రిక్ ట్రాక్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చంనాయుడు

దేశంలోనే మొదటిసారిగా ఎలక్ట్రికల్ ట్రాక్టర్‌ను మురుగని గ్రూపు సంస్థ ప్రవేశపెట్టగా షోరూంను స్థానిక ఆటో నగర్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చంనాయుడు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డీజిల్, పెట్రోల్ వాహనాల వినియోగం క్రమంగా తగ్గిస్తూ ఎలక్ట్రికల్ బస్సులు, కార్లు, టూవీలర్స్ ప్రజలు వాడుతున్నారని చెపాపరు. ఆసియా ఖండంలోనే తొలిసారిగా ఎలక్ట్రికల్ ట్రాక్టర్‌ను రైతులకు అందుబాటులోనికి తేవడం శుభ పరిణామమన్నారు. తక్కువ నిర్వహణ ఖర్చుతో ఎక్కువకాలం సేవలు అందించే ఈ ట్రాక్టర్ రైతులకు ఎంతో లాభదాయకమన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ పనులకు సాధన ట్రాక్టర్లను రైతులు ఏ విధంగా వినియోగిస్తారో ఈ ట్రాక్టర్‌ను అదేవిధంగా ఉపయోగించవచ్చునన్నారు. గ్రామపంచాయతీలు మున్సిపాలిటీల్లో ఇలాంటి ట్రాక్టర్లు తీసుకువచ్చేలా ఆలోచన చేస్తామన్నారు. రైతులకు సబ్సిడీతో ఈ ట్రాక్టర్లు అందుబాటులోకి వచ్చే విధంగా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. రాష్ట్రంలో భారీ స్థాయిలో ఛార్జింగ్ స్టేషన్లో అందుబాటులోకి తెచ్చేలా సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ సోలార్ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ వాతావరణ, ధ్వని కాలుష్యాన్ని నివారించి, గ్రీన్ ఎనర్జీని పెంపొందించడానికి ఎలక్ట్రికల్ వాహనాలు ఉపయోగపడతాయన్నారు. మురుగన్ గ్రూప్ సీఈఓ కె.హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఐదు గంటలు ఛార్జింగ్ పెడితే ఐదు టన్నుల భారాన్ని ఈ ట్రాక్టర్ మోయగలదన్నారు. అన్ని పరీక్షలూ చేసిన తర్వాతే రైతులకు అందుబాటులోకి తెచ్చామని వివరించారు.

970 కి. మీ లో పర్యాటక కోస్టల్ కారిడార్ ఏర్పాటు:మంత్రి కందుల.దుర్గేష్

ఆంధ్ర రాష్ట్రంలో పర్యాటక శాఖ పరంగా 970 కిలోమీటర్ల మేర పర్యాటక కోస్టల్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు సాంస్కృతిక,పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ వెల్లడించారు.శనివారం సులూరుపేట లో ఫ్లెమింగో ఫెస్టివల్ పండుగను ప్రారంభించిన మంత్రి మండల పరిధిలోని నేలపట్టు పక్షుల కేంద్రాన్ని సందర్శించారు.చెట్లపై విడిది చేసి ఉన్న విదేశీ పక్షులను తిలకించి వాటి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆనవాయితీగా జరుగుతున్న పక్షుల పండుగను వైసీపీ ప్రభుత్వం పక్కన పడేశారని గుర్తు చేశారు.ఎన్ డి ఏ ప్రభుత్వంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుముకుత వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని జాతీయస్థాయిలో గుర్తించి పర్యాటకులు వచ్చేలా కోస్టల్ కారిడార్ నిర్మాణాన్ని శ్రీకారం చుట్టూ ఉన్నట్లు పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం స్వర్గధామం

వైసిపి చేస్తున్న అసత్య గ్లోబల్ ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు: టీడీపి వెల్లడి

ఎన్ డి ఏ కేంద్రంగా , కూటమి పాలనలో భాగంగా .. రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు స్వర్గధామం గా తీర్చిదిద్దుతున్నారని.. టిడిపి నేత నరసింహ యాదవ్ కొనియాడారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా ముందు యాదవ నాయకులు ఈతమాకుల హేమంత్ కుమార్ తదితరులతో కలిసి నరసింహా యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని నాశనం చేసిన వైకాపా .. కూటమిపాలనపై కుట్రతో , అసత్యపు గ్లోబల్ ప్రచారాలను ప్రజలలోకి పంపుతున్నదని ఆరోపించారు. ఇలాంటి వాటి పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల దోపిడి పాలనలోని నిజాలు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని గతాన్ని గుర్తు చేశారు. వైకుంఠ ఏకాదశి బైరాగి పట్టెడ దర్శన క్యూలైన్ల తొక్కిసలాటలో మృతులు ఆరుగురు ఘటనలో భక్తులు స్కూల్ గ్రౌండ్లో దర్శన టోకెన్స్ కట్టించుకోవడానికి ఎదురు చూస్తుంటే.. వైసీపీ కార్పోరేటర్ కి సంబంధించిన వ్యక్తులకు స్పెషల్ గా వీఐపీ లు లాగా టోకెన్స్ కట్టించుకోవడం వలనే ఈ తొ క్కిసలాట జరిగిందని.. ఇందుకు సాక్షాలు ఉన్నాయని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి పాలనలో విశాఖఉక్కు , పోలవరం ప్రాజెక్టు లాంటివి.. ఎన్నో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా.. నిద్రావ్యస్థ లో ఉండేవన్నారు. నేడు కేంద్రం ద్వారా వీటన్నింటికీ నిధులు సమకూర్చి.. సీఎం చంద్రబాబు విజయవంతమైన పాలనను కొనసాగిస్తున్నారని కొనియాడారు. వైసిపి హయాంలో జరిగిన కష్టాలు , నష్టాలు , దోపిడీలు , హత్యలు , మానభంగాలు లాంటి అన్నింటిని.. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మీడియా ముందు గుర్తు చేసుకున్నారు.

అన్నపూర్ణ సమేత శ్రీ హరహరేశ్వర స్వామి వారి మహా కుంభాభిషేకం ప్రారంభ పూజలు.

శ్రీకాళహస్తి, జనవరి 19,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన గిరి ప్రదక్షణ మార్గంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ హరహరేశ్వర స్వామి వారి మహా కుంభాభిషేకంలో భాగంగా ఆదివారం ఉదయం కలిశ పూజ,పూర్ణాహుతి, స్వామి అమ్మవార్ల కలిసాభిషేకాలను శాస్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ లోకేష్ రెడ్డి, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అధికార నందికి పూజలు.

శ్రీకాళహస్తి, జనవరి 19,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ప్రధాన ద్వారం కంచుగడప వద్ద ఉన్న అధికారనంది కుంబాభిషేకంలో భాగంగా ఆదివారంపూజలు నిర్వహించారు. ఉదయం కలిశపూజ పూర్ణాహుతి అధికారానంది అభిషేకాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకరన్ గురుకుల్ ఆధ్వర్యంలో అభిషేకం గురుకుల్ సురేష్ గురుకుల్శాస్రోక్తంగా నిర్వహించారు.కార్యక్రమంలో దేవస్థానంకార్యనిర్వహణాధికారి,డిప్యూటీవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్,ముఖ్య అర్చక ఎస్.ఎం.కె శ్రీనివాస్ గురుకుల్, పౌరోహితుడు అర్ధగిరి మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అమిత్ షా పర్యటనపై సీపీఎం నిరసన

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPM
శ్రీకాళహస్తి డివిజన్ కమిటీ

శ్రీకాళహస్తి,జనవరి 19,మనం న్యూస్: పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలనీ, ఆయన్ను మంత్రి పదవి నుంచి ఉద్వాసన పలకాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలిపారు. గో బ్యాక్ అమిత్ షా అంటూ నినాదాలు చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, నాయకులు పెనగడం గురవయ్య, వెంకటేష్, రాధమ్మ, రాపూరు సుబ్రమణ్యం, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

జనవరి 20 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ.

జిల్లా కలెక్టర్.

చిత్తూరు,జనవరి19: : జనవరి 20 వ తేదీన సోమవారం చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.